रेल भर्ती बोर्ड / RAILWAY RECRUITMENT BOARD
सी ई एन - 06/2025 - CEN - 06/2025
एनटीपीसी (स्नातक स्तर) की भर्ती / Recruitment of NTPC Graduate Level

# RRB NTPC GRADUATE 2025 CBT 2

Graduate Level | CEN 06/2025

**TELUGU ANSWER KEY**

## Official Answer Key with Solutions

All 1 Shifts · 10-07-2026 to 10-07-2026

| | |
|---|---|
| **Questions** | 120 |
| **Marking** | +1 correct / -1/3 wrong |
| **Duration** | 90 minutes |
| **Sections** | Maths 35 · Reasoning 35 · General Awareness 50 |

Every paper here is the official RRB response sheet with the correct answer marked.

### HOW TO USE THIS BOOK

1. Open the INDEX on the next page.
2. Click any row to jump straight to that date and shift.
3. Correct options are ticked in green, wrong ones crossed in red.
4. Use the bookmarks panel of your PDF reader to move between shifts.

Check your marks, normalized score and zone-wise rank free at
**rank.qmaths.in**


**Blackbook**

Score & Rank Calculator · rank.qmaths.in

Compiled 10 September 2026

# INDEX · Click any row to open that paper

RRB NTPC Graduate 2025 (Telugu) · 1 shifts


| DAY | DATE | SHIFT | TIME | PAGE |
|---|---|---|---|---|
| Day 1 | **10-07-2026** | Shift 1 | 09:00 - 10:30 | 3 |

रेल भर्ती बोर्ड / RAILWAY RECRUITMENT BOARD

सी ई एन - 06/2025 - CEN - 06/2025

एनटीपीसी (स्नातक स्तर) की भर्ती / Recruitment of NTPC Graduate Level

| | |
|---|---|
| Test Center Name | iON Digital Zone iDZ 2 Batasingaram |
| Test Date | 10/07/2026 |
| Test Time | 9:00 AM - 10:30 AM |
| Subject | RRB NTPC GRADUATE CBT 2 |

*** Note**
**Correct Answer will carry 1 mark per Question.**
**Incorrect Answer will carry 1/3 Negative mark per Question.**

**1. Options shown in green color with a tick icon are correct.**
**2. Chosen option on the right of the question indicates the option selected by the candidate.**

Section : **RRB NTPC GRADUATE CBT 2**

**Q.1** ఒక నిర్దిష్ట సంఖ్యలో ప్రజలు ఉత్తరాభిముఖంగా ఒక వరుసలో కూర్చున్నారు. E వరుసకు అత్యంత ఎడమ వైపు చివరన కూర్చున్నాడు. E మరియు F మధ్య సరిగ్గా ఏడుగురు వ్యక్తులు కూర్చున్నారు. Fకి కుడివైపున మూడవ స్థానంలో A కూర్చున్నాడు. C మరియు B మధ్య సరిగ్గా నలుగురు వ్యక్తులు కూర్చున్నారు. E మరియు F కి సరిగ్గా మధ్యలో C కూర్చున్నాడు. B మరియు D మధ్య సరిగ్గా నలుగురు వ్యక్తులు కూర్చున్నారు. అత్యంత చివరలలో ఒకవైపున D కూర్చున్నాడు. వరుసలో కూర్చున్న మొత్తం వ్యక్తుల సంఖ్య ఎంత?

**Ans**
✗ A. 12
✗ B. 10
✗ C. 8
✓ D. 15

**Q.2** ₹3059 మొత్తం, మొదటి భాగంలో సగం, రెండవ భాగంలో నాలుగింట ఒక వంతు మరియు మూడవ భాగంలో ఎనిమిదింట ఒక వంతు సమానంగా ఉండేలా మూడు భాగాలుగా విభజించబడింది. మూడవ భాగం యొక్క విలువను (₹ లలో) కనుగొనండి.

**Ans**
✗ A. 1548
✓ B. 1748
✗ C. 1848
✗ D. 1948

**Q.3** ఒక సమాంతర చతుర్భుజం యొక్క భూమి అనేది దాని ఎత్తుకు మూడు రెట్లుగా ఉండి, వైశాల్యం 216 $cm^2$ ఉన్నట్లయితే, దాని ఎత్తును కనుగొనండి?

**Ans**
✗ A. $7\sqrt{2}$ cm
✗ B. $8\sqrt{2}$ cm
✗ C. $5\sqrt{2}$ cm
✓ D. $6\sqrt{2}$ cm

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

**Q.4** "ఆర్థిక సర్వే (2002-03)" అనేది 1991 సంస్కరణల అనంతరం "ప్రపంచీకరణ ప్రభావం" గురించి చర్చించింది. అయితే, ఒక జిల్లా కొత్త పరిశ్రమలను ఆకర్షించడానికి ప్రయత్నించినప్పుడు, ఈ ప్రభావాన్ని ఉత్తమంగా ప్రతిబింబించే 'వ్యూహం' ఏది?

**Ans**

✗ A. విదేశీ ఆర్థిక సంస్థలపై నియంత్రణలు విధించడం

✗ B. వ్యవసాయ రాయితీలను పెంచడం

✓ C. దేశీయ-విదేశీ ఉమ్మడి వ్యాపారాలను ప్రోత్సహించడం

✗ D. పారిశ్రామిక లైసెన్సులను విస్తరించడం

**Q.5** పంచాయతీ రాజ్ వ్యవస్థలో, మండల లేదా తాలూకా పంచాయతీలు ఏ స్థాయిలో పనిచేస్తాయి?

**Ans**

✓ A. ఇంటర్మీడియట్(మధ్యస్థ) స్థాయి

✗ B. మెట్రోపాలిటన్ స్థాయి

✗ C. జిల్లా స్థాయి

✗ D. గ్రామ స్థాయి

**Q.6** డేటాలో మార్పు ఫలితాన్ని వినియోగదారులు తక్షణమే చూడడానికి ఏ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ అనుమతిస్తుంది?

**Ans**

✗ A. డేటాబేస్ సాఫ్ట్‌వేర్

✗ B. వర్డ్ ప్రాసెసర్

✓ C. స్ప్రెడ్‌షీట్

✗ D. ప్రెజెంటేషన్ టూల్

**Q.7** ఒక పనిని 'A' అనే వ్యక్తి 9 రోజులు మరియు 'B' అనే వ్యక్తి 22 రోజులలో పూర్తి చేయగలిగితే, వారు కలిసి 2 రోజులు పని చేసినట్లయితే, పనిలో ఇంకా ఎంత భాగం మిగిలి ఉంటుంది?

**Ans**

✓ A. $\frac{68}{99}$

✗ B. $\frac{71}{99}$

✗ C. $\frac{73}{99}$

✗ D. $\frac{76}{99}$

**Q.8** MS వర్డ్ 2021లో టేబుల్ యొక్క ఎంచుకున్న సెల్స్ లోపల టెక్స్ట్‌ని నిలువుగా ఎలా కేంద్రీకరించవచ్చు?

**Ans**

✗ A. Home tab > Paragraph group > Justify (హోమ్ ట్యాబ్ > పారాగ్రాఫ్ గ్రూప్ > జస్టిఫై )

✗ B. Home tab > Paragraph group > Align Right (హోమ్ ట్యాబ్ > పారాగ్రాఫ్ గ్రూప్ > అలైన్ రైట్)

✗ C. Home tab > Paragraph group > Align Left (హోమ్ ట్యాబ్ > పారాగ్రాఫ్ గ్రూప్ > అలైన్ లెఫ్ట్)

✓ D. Right-click selection > Table Properties > Cell tab > Vertical alignment: Center (రైట్-క్లిక్ సెలక్షన్ > టేబుల్ ప్రాపర్టీస్ > సెల్ ట్యాబ్ > వర్టికల్ అలైన్‌మెంట్: సెంటర్)

**Q.9** మార్చి 2026లో, ఇన్వేసివ్ ఏలియన్ స్పీసీస్‌పై ఏ సంస్థ ఒక కమిటీని ఏర్పాటు చేసింది?

**Ans**

✓ A. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ(జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ)

✗ B. పర్యావరణ మంత్రిత్వ శాఖ

✗ C. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్(భారతీయ అటవీ పరిశోధన మండలి)

✗ D. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్(కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి)

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now

**Q.10** కింది సమీకరణంలో '+' మరియు '–' లను పరస్పరం మార్చినట్లయితే, అలాగే '×' మరియు '÷' లను కూడా పరస్పరం మార్చినట్లయితే, ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?

81 x 9 – 14 ÷ 2 + (60 x 6) ÷ 3 – 49 + 15 = ?

**Ans**
- ✗ A. 64
- ✗ B. 32
- ✗ C. 56
- ✓ D. 41

**Q.11** A, B, C, D, E, F, G మరియు H అనే ఎనిమిది మంది వ్యక్తులు ఒక చదరపు బల్ల చుట్టూ కేంద్రాభిముఖంగా కూర్చున్నారు. వారిలో కొందరు మూలలలో కూర్చోగా, మరికొందరు భుజాల సరిగ్గా మధ్య భాగంలో కూర్చున్నారు. Hకి కుడివైపు రెండవ స్థానంలో B కూర్చున్నాడు. ఏ భుజం మధ్యలోనూ B కూర్చోడు. E మరియు Bలకు F తక్షణ పొరుగువాడు. Hకి ఎడమవైపు మూడవ స్థానంలో D కూర్చున్నాడు. ఒక మూలలో G కూర్చున్నాడు. Aకి కుడివైపు రెండవ స్థానంలో C కూర్చున్నాడు. Dకి ఎడమవైపు నుండి లెక్కించినప్పుడు, D మరియు Aల మధ్య ఎంతమంది వ్యక్తులు కూర్చున్నారు?

**Ans**
- ✓ A. ఐదుగురు
- ✗ B. ఒకరు
- ✗ C. నలుగురు
- ✗ D. ముగ్గురు

**Q.12** '+' మరియు '–' పరస్పరం మార్చి, '×' మరియు '÷' లను పరస్పరం మార్చుకుంటే, ఈ క్రింది సమీకరణంలో '?' స్థానంలో ఏమి వస్తుంది?

35 + 10 × 2 – 15 ÷ 3 = ?

**Ans**
- ✓ A. 75
- ✗ B. 74
- ✗ C. 77
- ✗ D. 76

**Q.13** క్రింది వారిలో, జూన్ 2025లో 'భారతదేశ బాహ్య గూఢచార సంస్థ' అయిన "రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (RAW)" కార్యదర్శి(సెక్రటరీ)గా ఎవరు నియమితులయ్యారు?

**Ans**
- ✗ A. అరవింద్ కుమార్
- ✗ B. రవి సిన్హా
- ✓ C. పరాగ్ జైన్
- ✗ D. సమంత్ గోయెల్

**Q.14** 1885లో 'భారత జాతీయ కాంగ్రెస్'ను స్థాపించిన ఘనత క్రింది వారిలో ఎవరికి దక్కింది?

**Ans**
- ✗ A. లార్డ్ కర్జన్ (Lord Curzon)
- ✓ B. అలెన్ ఆక్టేవియన్ హ్యూమ్ (Allan Octavian Hume)
- ✗ C. లార్డ్ రిపన్ (Lord Ripon)
- ✗ D. లార్డ్ డఫెరిన్ (Lord Dufferin)

**Q.15** ఒమైరా 'F' బిందువు నుండి ప్రారంభమై, ఆమె దక్షిణం వైపు 45 m, ఎడమ మలుపు తీసుకుని 30 m, మళ్ళీ ఎడమ మలుపు తీసుకుని 20 m నడిచి, C బిందువు వద్ద ఆగుతుంది. అంజన్, 'C' బిందువుకు ఉత్తరం వైపు 15 m దూరంలో ఉన్న 'Q' బిందువు నుండి నుండి ప్రారంభమై, అతను తూర్పు వైపు 30 m, ఎడమ మలుపు తీసుకుని 10 m నడిచి, 'U' బిందువు వద్ద ఆగుతాడు. F మరియు U బిందువుల మధ్య అత్యల్ప దూరం ఎంత? (అన్ని మలుపులు 90° మలుపులు మాత్రమే.)

**Ans**
- ✗ A. 35 m
- ✗ B. 25 m
- ✗ C. 75 m
- ✓ D. 60 m

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play


**Q.16** ఈ క్రింది అక్షరం, సంఖ్య, చిహ్న శ్రేణిని పరిశీలించి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలి. లెక్కింపు ఎడమ నుండి కుడికి మాత్రమే చేయాలి.

(ఎడమ) Y 7 H # 4 B Q $ 3 L 9 @ N 8 X Z * & T 2 R (కుడి)

వీటిలో దాని తక్షణం ముందు ఒక సంఖ్య మరియు తక్షణం తర్వాత ఒక అక్షరం ఉండే చిహ్నాలు ఎన్ని ఉన్నాయి?

**Ans**
- ✗ A. ఏదీ కాదు
- ✗ B. మూడు
- ✗ C. రెండు
- ✓ D. ఒకటి

**Q.17** ఇచ్చిన పటంలో, AB అనేది CD కి సమాంతరంగా ఉంది మరియు RS అనేది ఒక తిర్యగ్రేఖ. X విలువను కనుగొనండి.




**Ans**
- ✓ A. 55
- ✗ B. 45
- ✗ C. 35
- ✗ D. 65

**Q.18** ఒక దుకాణదారుడు, ఒక ల్యాప్‌టాప్‌ను ₹40,000కు కొనుగోలు చేసి, మొదట దానిని 20% లాభంతో అమ్మిన తర్వాత, కొనుగోలుదారుడు దానిని మరొక వ్యక్తికి 10% నష్టంతో అమ్మినట్లయితే, ఆ ల్యాప్‌టాప్ తుది 'అమ్మకపు ధర' ఎంత?

**Ans**
- ✗ A. ₹48,000
- ✗ B. ₹50,000
- ✓ C. ₹43,200
- ✗ D. ₹42,000

**Q.19** సూక్ష్మీకరించండి: $\frac{(2^4 \times 3^4 \times 5^4)}{(2^2 \times 3^2 \times 5^2)}$

**Ans**
- ✗ A. 909
- ✗ B. 905
- ✗ C. 910
- ✓ D. 900

Blackbook

Generated by rank.qmaths.in

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

**Q.20** కణ విభజన మరియు పనితీరు పరంగా ఇతర మొక్కల కణజాలాల నుండి విభాజ్య కణజాలాన్ని ఏ లక్షణం ఉత్తమంగా వేరు చేస్తుంది?

**Ans**
- ✗ A. కణాలు మొక్కల ఉపరితలంపై రక్షణాత్మక కవచాన్ని ఏర్పరుస్తాయి
- ✗ B. కణాలు మొక్క అంతటా నీరు మరియు ఖనిజాలను రవాణా చేస్తాయి
- ✗ C. కణాలు ముఖ్యమైన పోషకాలను నిల్వ చేస్తాయి మరియు నిల్వ(రిజర్వ్)లను నిర్వహిస్తాయి
- ✓ D. కణాలు చురుకుగా విభజన చెంది మొక్కల పెరుగుదలకు దోహదం చేస్తాయి

**Q.21** ప్రసిద్ధ నవల "ది గైడ్ (The Guide)" ఏ 'భారతీయ రచయిత' చేత రచించబడింది?

**Ans**
- ✗ A. రాజా రావు
- ✗ B. విక్రమ్ సేథ్
- ✓ C. R.K. నారాయణ్
- ✗ D. ఖుష్వంత్ సింగ్

**Q.22** క్రింది ఇచ్చికాలలో ఏది $27x^3 + 343y^3 + 189x^2y + 441xy^2$ కి సమానం?

**Ans**
- ✗ A. $(5x + 7y)^3$
- ✗ B. $(7x + 3y)^3$
- ✗ C. $(3x + 10y)^3$
- ✓ D. $(3x + 7y)^3$

**Q.23** ఇవ్వబడిన శ్రేణిలో '?' స్థానంలో ఏమి రావాలి?

111, 223, 449, 903, 1813, ?

**Ans**
- ✗ A. 3536
- ✓ B. 3635
- ✗ C. 3630
- ✗ D. 3036

**Q.24** ఈ క్రింది వాటిలో 'గాలి లేదా మట్టిలోని కార్బన్ డైయాక్సైడ్ నీటితో కలిసి, రసాయన శైథిల్యం (Chemical Weathering) ప్రక్రియలో ఖనిజాలను విచ్ఛిన్నం చేసే ప్రక్రియ'ను ఏమని అంటారు?

**Ans**
- ✗ A. కార్బాక్సిలేషన్
- ✓ B. కార్బోనేషన్
- ✗ C. కార్బ్యురేషన్
- ✗ D. కార్బోలేషన్

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

**Q.25** ఈ ప్రశ్నలో, ఒక సంఖ్య/చిహ్నం సమూహానికి క్రింద ఇవ్వబడిన కోడ్‌లు మరియు వాటిని అనుసరించే షరతుల ప్రకారం అక్షర కోడ్‌లు ఇవ్వబడ్డాయి. ఈ షరతులను అనుసరించి సరైన కోడ్ కలయికయే మీ సమాధానం. ఒకవేళ ఏ షరతులు వర్తించకపోతే, పట్టికలో ఇచ్చిన విధంగా ఆయా సంఖ్య/చిహ్నంకు సంబంధించిన కోడ్‌లను నేరుగా ఉపయోగించాలి.

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| సంఖ్య/చిహ్నం | 3 | $ | 5 | 1 | @ | % | 2 | & | + | 7 | # | 8 | 4 | 6 |
| కోడ్ | W | I | D | M | O | H | Z | T | G | S | U | E | X | V |

షరతులు:
(i) మొదటి మరియు చివరి మూలకాలు రెండూ చిహ్నాలు అయితే, ఆ రెండింటి (మొదటి మరియు చివరి మూలకాల) కోడ్‌లను పరస్పరం మార్చాలి.
(ii) మొదటి మూలకం ఒక బేసి సంఖ్య మరియు చివరి మూలకం ఒక సరి సంఖ్య అయితే, ఆ మొదటి మరియు చివరి మూలకాలకు © అనే కోడ్‌ను కేటాయించాలి.
(iii) రెండవ మరియు మూడవ మూలకాలు రెండూ పరిపూర్ణ వర్గాలు అయితే, మూడవ మూలకానికి రెండవ మూలకం యొక్క కోడ్‌నే కేటాయించాలి.

ఈ క్రింది సంఖ్య-చిహ్న సమూహానికి కోడ్ ఏమిటి?

3 % @ 1 4

Ans
✔ A. © H O M ©
✘ B. W H O M X
✘ C. W M O H ©
✘ D. © M O H ©

**Q.26** 22 సెప్టెంబర్ 2025న, పారిస్‌లో జరిగిన వేడుకలో , 2025 సంవత్సరానికి గాను 'బ్యాలన్ డి ఓర్' (పురుషుల) (Ballon d'Or (Men's)) పురస్కారాన్ని గెలుచుకున్న క్రీడాకారుడు ఎవరు?

Ans
✘ A. కైలియన్ ఎంబాప్పే
✘ B. జూడ్ బెల్లింగ్హామ్
✘ C. ఎర్లింగ్ హాలండ్
✔ D. ఉస్మాన్ డెంబెలే

**Q.27** M యొక్క తల్లి L. O యొక్క తల్లి M. H యొక్క సోదరి O. P యొక్క భార్య H. F యొక్క తండ్రి P. G యొక్క తల్లి F. F కి M ఏమవుతారు?

Ans
✘ A. సోదరి యొక్క కుమార్తె
✘ B. తండ్రి యొక్క సోదరి
✘ C. తల్లి యొక్క సోదరి
✔ D. తల్లి యొక్క తల్లి

**Q.28** భారతదేశంలో 'నియంత్రిత వడ్డీ రేట్ల' నుండి 'మార్కెట్ నిర్ణీత రేట్ల'కు మారాలని సిఫార్సు చేసిన 'కమిటీ' ఏది?

Ans
✘ A. చెల్లయ్య కమిటీ (1991)
✘ B. కేల్కర్ కమిటీ (2002)
✔ C. నరసింహం కమిటీ I (1991)
✘ D. రంగరాజన్ కమిటీ (1997)

**Q.29** ఈ క్రింది వాటిలో 'రెండవ పంచవర్ష ప్రణాళిక' కాలంలో ఆమోదించబడిన 'పారిశ్రామిక విధాన తీర్మానం (1956)' దేనిని లక్ష్యంగా పెట్టుకుంది?

Ans
✘ A. భారీ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయడం
✔ B. సమాజంలోని సామ్యవాద నమూనాను స్థాపించడం
✘ C. వినియోగ వస్తువుల పరిశ్రమలను మాత్రమే ప్రోత్సహించడం
✘ D. ప్రభుత్వ రంగ ప్రమేయాన్ని తగ్గించడం

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

Q.30 7 సంవత్సరాలలో, వడ్డీ సంవత్సరానికి ఒకసారి లెక్కించే పద్ధతిలో, కొంత మొత్తం డబ్బు నిర్దిష్ట చక్రవడ్డీ రేటుతో దానికదిగా మూడు రెట్లు అయితే, ఎన్ని సంవత్సరాలలో అది దానికదిగా 27 రెట్లు అవుతుంది?

Ans
❌ A. 23 సంవత్సరాలు
❌ B. 11 సంవత్సరాలు
❌ C. 31 సంవత్సరాలు
✔ D. 21 సంవత్సరాలు

Q.31 క్రింది వాటిలో, ఇచ్చిన శ్రేణిని తార్కికంగా పూర్తిచేసే ప్రశ్నార్థకాన్ని (?) భర్తీ చేయు అక్షర-సంఖ్య సమూహం ఏది?

KDW 25, NGZ 35, QJC 55, TMF 95, WPI 175, ?

Ans
❌ A. ZSG 335
❌ B. ZML 335
❌ C. LSL 335
✔ D. ZSL 335

Q.32 ఈ దత్తాంశం యొక్క సరాసరికి సంబంధించిన మధ్యమ విచలనాన్ని(mean deviation) కనుగొనండి?

5, 10, 15, 20, 25

Ans
❌ A. 5
✔ B. 6
❌ C. 7
❌ D. 8

Q.33 ఈ క్రింది వాటిలో, "సస్టైనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా యాక్ట్, 2025" కింద ఏర్పాటు చేయబడిన 'బోర్డు' ఏది?

Ans
❌ A. సెంట్రల్ రేడియేషన్ మానిటరింగ్ బోర్డు (Central Radiation Monitoring Board)
❌ B. న్యూక్లియర్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డు (Nuclear Power Development Board)
✔ C. అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు (Atomic Energy Regulatory Board)
❌ D. నేషనల్ న్యూక్లియర్ సేఫ్టీ బోర్డు (National Nuclear Safety Board)

Q.34 అమిత్ నేల మీద నిలబడి, 100 m పొడవైన దారంతో 30° ఊర్ధ్వ కోణంలో గాలిపటం ఎగురవేస్తున్నాడు. నితిన్ 10 m ఎత్తు ఉన్న భవనం పైకప్పుపై నిలబడి, 45° ఊర్ధ్వ కోణంతో తన గాలిపటాన్ని ఎగురవేస్తున్నాడు. ఆ ఇద్దరు బాలురూ గాలిపటాలు కలిసే బిందువుకి ఎదురెదురు వైపులా నిలబడి ఉన్నారు. రెండు గాలిపటాలు ఒకే బిందువు వద్ద కలిసేలా నితిన్ ఉపయోగించాల్సిన దారం పొడవును (m లలో) కనుగొనండి.

Ans
❌ A. $50\sqrt{3}$
✔ B. $40\sqrt{2}$
❌ C. $50\sqrt{2}$
❌ D. $40\sqrt{3}$

Q.35 C మరియు D బిందువుల వద్ద అంతర వృత్తాన్ని ఖండిస్తూ, బాహ్య వృత్తంపై AB అనే జ్యాతో 'O' ను ఉమ్మడి కేంద్రంగా కలిగిన రెండు ఏకకేంద్రీయ వృత్తాలు ఉన్నాయి. కేంద్రం నుండి జ్యా యొక్క దూరం 3 cm, బాహ్య వ్యాసార్థం 13 cm మరియు అంతర వ్యాసార్థం 7 cm అయితే, AC పొడవు (cm లలో) ఎంత?

Ans
❌ A. $5\sqrt{10}$
✔ B. $2\sqrt{10}$
❌ C. $4\sqrt{10}$
❌ D. $3\sqrt{10}$

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

Q.36 అధిక తేమను నిలిపి ఉంచే సామర్థ్యం కారణంగా, పత్తి సాగుకు అత్యంత అనుకూలమైనదిగా సాంప్రదాయకంగా పరిగణించబడే నేల రకం భారతదేశంలో ఏది?

Ans ✔ A. బంకమట్టి మరియు తేమ సమృద్ధిగా కలిగిన నల్లరేగడి నేల
✘ B. హిమాలయ నదుల ద్వారా నిక్షేపించబడిన ఒండ్రు నేలలు
✘ C. పశ్చిమ దిశలోని శుష్క ప్రాంతాలలో కనిపించే ఎడారి నేల
✘ D. అధిక వర్షపాతం ఉన్న ప్రాంతాలలో లాటరైట్ నేలలు కనిపిస్తాయి

Q.37 ఒక నిర్దిష్ట కాలవ్యవధిలో జరిగే పని రేటును సూచించే 'భౌతిక రాశి' ఏది?

Ans ✘ A. బలం
✘ B. స్థానభ్రంశం
✔ C. సామర్థ్యం
✘ D. శక్తి

Q.38 10 ohms నిరోధకత (రెసిస్టెన్స్) కలిగిన ఒక తీగను రెండు సమాన భాగాలుగా కత్తిరించి, సమాంతరంగా అనుసంధానం చేసినట్లయితే, వాటి 'ఫలిత నిరోధకత (రెసిస్టెన్స్)' ఎంత అవుతుంది?

Ans ✘ A. 5 ohms
✘ B. 10 ohms
✘ C. 20 ohms
✔ D. 2.5 ohms

Q.39 (x + 3) మరియు (x – 3) ల మధ్యమానుపాతం 4 అయితే, x విలువ ఎంత, ఇక్కడ x>0 గా ఉంటుంది?

Ans ✔ A. 5
✘ B. 6
✘ C. 4
✘ D. 3

Q.40 A, B, C, M, N మరియు Oలలో ప్రతి ఒక్కరూ వేర్వేరు మార్కులు సాధించారు. B కంటే తక్కువ మార్కులు ఇద్దరు వ్యక్తులు మాత్రమే సాధించారు. M కి తక్షణమే C ఎక్కువ మార్కులు సాధించారు. M మరియు Oల మధ్య ఇద్దరు వ్యక్తులు మాత్రమే మార్కులు సాధించారు. N కంటే A ఎక్కువ మార్కులు సాధించాడు. O కంటే తక్కువ మార్కులు ఎవరూ సాధించలేదు. ఎంతమంది N కంటే ఎక్కువ మార్కులు సాధించారు?

Ans ✘ A. ఇద్దరు
✘ B. ఒకరు
✘ C. ముగ్గురు
✔ D. నలుగురు

Q.41 కింది సమీకరణంలో '+' మరియు '–' లను పరస్పరం మార్చినట్లయితే, అలాగే '×' మరియు '÷' లను కూడా పరస్పరం మార్చినట్లయితే, ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?

42 x 3 – 25 ÷ 5 + (56 x 8) ÷ 2 – 24 = ?

Ans ✘ A. 158
✔ B. 149
✘ C. 132
✘ D. 167

Q.42 ఒక Δ XYZలో, ∠X యొక్క కోణ సమద్విఖండన రేఖ XT అనేది భుజం YZని T వద్ద కలుస్తుంది. ఒకవేళ XY = 5.6 cm, YZ = 6 cm మరియు YT = 3.2 cm అయితే, XZ యొక్క విలువను కనుగొనండి?

Ans ✘ A. 6 cm
✘ B. 4.2 cm
✔ C. 4.9 cm
✘ D. 5.4 cm

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

**Q.43** భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ గ్రామ, మధ్యంతర మరియు జిల్లా స్థాయిలలో పంచాయతీల ఏర్పాటును ప్రత్యేకంగా నిర్దేశిస్తుంది?

**Ans**
- ✗ A. ఆర్టికల్ 243A
- ✗ B. ఆర్టికల్ 243H
- ✓ C. ఆర్టికల్ 243B
- ✗ D. ఆర్టికల్ 243D

**Q.44** రాహుల్ వయస్సు మరియు అతని కుమారుని వయస్సు మధ్య నిష్పత్తి 7 : 2. రాహుల్ 49 సంవత్సరాలు పెద్ద అయితే, అతని కుమారుని వయస్సు ఎంత?

**Ans**
- ✗ A. 12 సంవత్సరాలు
- ✗ B. 13 సంవత్సరాలు
- ✗ C. 15 సంవత్సరాలు
- ✓ D. 14 సంవత్సరాలు

**Q.45** క్రింది త్రయాలలో, ప్రతి అక్షర సమూహం ఒక నిర్దిష్ట తర్కాన్ని అనుసరించి తదుపరి దానికి సంబంధించినది. ఇచ్చిన ఐచ్ఛికాల నుండి, అదే తర్కాన్ని అనుసరించే ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.

BARS - ARBS - SRAB
FLAM - LAFM - MALF

**Ans**
- ✓ A. KEAT - EAKT - TAEK
- ✗ B. MIND - INMD - INDM
- ✗ C. BALK - ABLK - KALB
- ✗ D. WAST - WSAT - TSAW

**Q.46** ఈ క్రింది వాటిలో విదేశీయులకు కాకుండా, పౌరులకు మాత్రమే అందుబాటులో ఉండే 'ప్రాథమిక హక్కు' ఏది?

**Ans**
- ✗ A. జీవించే మరియు వ్యక్తిగత స్వేచ్ఛా హక్కు
- ✗ B. చట్టం ముందు అందరూ సమానులే అను హక్కు
- ✗ C. దోపిడి నుండి రక్షణకు హక్కు
- ✓ D. వాక్ స్వాతంత్ర్యం మరియు భావ ప్రకటనా హక్కు

**Q.47** మిశ్రమ ఆవర్తన దశాంశాలు కలిగిన కింది సమీకరణాన్ని x కోసం సాధించి, ఆ సాధనను సామాన్య(vulgar) భిన్నం రూపంలో వ్యక్తపరచండి.
3x + 2.3666... = 5.4666...

**Ans**
- ✗ A. $\frac{29}{31}$
- ✗ B. $\frac{31}{20}$
- ✗ C. $\frac{31}{26}$
- ✓ D. $\frac{31}{30}$

**Q.48** క్రింది వాటిలో, 'సింధు లోయ నాగరికత'లో 'నౌకా నిర్మాణ ప్రదేశం(డాక్‌యార్డ్)' కనుగొనబడిన ప్రదేశం ఏది?

**Ans**
- ✗ A. మొహెంజో-దారో
- ✓ B. లోథాల్
- ✗ C. హరప్పా
- ✗ D. కాళీబంగన్

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

Q.49 ఒక చొక్కా ధరను 20% పెంచి, తర్వాత 20% తగ్గించినట్లయితే, ఆ ధరలో వచ్చిన నికర మార్పు శాతం ఎంత?

Ans
✔ A. 4% తగ్గుదల
✘ B. మార్పు ఉండదు
✘ C. 8% తగ్గుదల
✘ D. 0.4% పెరుగుదల

Q.50 '+' మరియు '−' లను పరస్పరం మార్చి, '×' మరియు '÷' లను పరస్పరం మార్చితే, క్రింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?

108 × 4 − 13 + 4 ÷ 7 = ?

Ans
✘ A. 16
✘ B. 10
✘ C. 14
✔ D. 12

Q.51 PQ మరియు QR అనే రెండు స్పర్శరేఖలు, O కేంద్రం కలిగి ఉన్న వృత్తముకి బాహ్య బిందువు Q నుండి గీయబడతాయి. $OQ = 41\,cm$, $\angle PQR = 60^\circ$ మరియు వృత్త వ్యాసార్థం 9 cm అయితే, $\triangle PRQ$ చుట్టుకొలత కనుగొనండి.

Ans
✘ A. 135 cm
✘ B. 80 cm
✔ C. 120 cm
✘ D. 95 cm

Q.52 ఒక నిర్దిష్ట తర్కాన్ని అనుసరిస్తూ 9 అనేది 117కి సంబంధం కలిగి ఉంటుంది. అదే తర్కాన్ని అనుసరిస్తూ, 12 అనేది 156కి సంబంధం కలిగిస్తుంది. అదే తర్కాన్ని అనుసరిస్తూ, ఈ క్రింది వాటిలో 17 అనేది దేనితో సంబంధం కలిగి ఉంది?
(గమనిక: సంఖ్యలను దాని విడి అంకెలుగా విభజించకుండా, మొత్తం సంఖ్యలపైనే పరిక్రియలు చేయాలి. ఉదా. 13 – 13 కి కూడడం/నుండి తీసివేయడం/తో గుణించడం మొదలైన పరిక్రియలు చేయవచ్చు. 13ని 1 మరియు 3గా విడగొట్టి, ఆపై 1 మరియు 3పై గణిత పరిక్రియలు చేయడం అనుమతించబడదు.)

Ans
✔ A. 221
✘ B. 186
✘ C. 201
✘ D. 197

Q.53 8,7 మరియు 11లతో భాగించినప్పుడు ప్రతి సందర్భంలో 4ని శేషంగా మిగిల్చే అతిపెద్ద నాలుగు అంకెల సంఖ్య ఏది?

Ans
✘ A. 9956
✘ B. 9624
✔ C. 9860
✘ D. 9811

Q.54 ప్రారంభంలో నిశ్చల స్థితిలో ఉన్న ఒక పెట్టెను కుడివైపునకు 30 N బలంతో నెట్టినప్పుడు, ఘర్షణ ఎడమవైపునకు 30 N బలాన్ని ప్రయోగిస్తుంది. ఆ పెట్టె కదలికకు ఏమవుతుంది?

Ans
✘ A. పెట్టె నెమ్మదించి ఆగిపోతుంది.
✘ B. పెట్టె వ్యతిరేక దిశలో కదులుతుంది.
✔ C. పెట్టె నిశ్చల స్థితిలో ఉంటుంది.
✘ D. పెట్టె కుడివైపు వేగవంతం అవుతుంది

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

Q.55 ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షర-సమూహాలలో మూడు ఒక ప్రత్యేక రీతిలో ఒకే విధంగా ఉంటూ, తద్వారా ఒక సముదాయంగా ఏర్పడుతాయి. ఆ సముదాయానికి చెందని అక్షర-సమూహం ఏది?
(గమనిక: భిన్నమైన పదం హల్లులు /అచ్చుల సంఖ్య లేదా అక్షర-సమూహంలో వాటి స్థానంపై ఆధారపడి ఉండదు.)

Ans
- ✗ A. HMP
- ✓ B. OSV
- ✗ C. JOR
- ✗ D. DIL

Q.56 సీక్రెట్ మౌంటెన్(Secret Mountain) అనేది ఎవరు రూపొందించిన ఒక మెటాహ్యూమన్ డిజిటల్ బ్యాండ్?

Ans
- ✗ A. శంకర్ మహదేవన్
- ✗ B. శ్రేయా ఘోషల్
- ✓ C. A.R. రెహ్మాన్
- ✗ D. అరిజిత్ సింగ్

Q.57 10 భుజాలు కలిగిన ఒక బహుభుజిలోని ఐదు అంతర్గత కోణాలలో ప్రతిదీ 185 డిగ్రీలుగా ఉండి, మిగిలిన ఐదు అంతర్గత కోణాలు సమానంగా ఉన్నట్లయితే, ఆ ఐదు కోణాలలో ప్రతిదీ (డిగ్రీలలో) దేనికి సమానంగా ఉంటుంది?

Ans
- ✗ A. 101
- ✗ B. 107
- ✗ C. 105
- ✓ D. 103

Q.58 ఈ క్రింది వాటిలో భారతదేశంలో 'ఒంటి కొమ్ము ఖడ్గమృగం' విజయవంతమైన సంరక్షణకు ప్రసిద్ధి చెందిన 'సంరక్షణ ప్రదేశం' ఏది?

Ans
- ✗ A. గిర్ జాతీయ ఉద్యానవనం
- ✗ B. సైలెంట్ వ్యాలీ జాతీయ ఉద్యానవనం
- ✓ C. కాజీరంగా జాతీయ ఉద్యానవనం
- ✗ D. పెరియార్ వన్యప్రాణుల అభయారణ్యం

Q.59 ఈ క్రింది నదులలో ఏది క్యాచ్‌మెంట్ ఏరియా (జలనయన ప్రాంతం) పరంగా భారతదేశంలో అతిపెద్ద డ్రైనేజ్ బేసిన్ (నదీ పరివాహక ప్రాంతం) ను ఏర్పరుస్తుంది?

Ans
- ✗ A. కృష్ణ
- ✗ B. నర్మద
- ✗ C. గోదావరి
- ✓ D. గంగ

Q.60 అక్షరక్రమం ఆధారంగా, క్రింది నాలుగింటిలో మూడు ఒక నిర్దిష్ట మార్గంలో ఒకేలా ఉండి, ఒక సముదాయాన్ని ఏర్పరుస్తాయి. ఆ సముదాయానికి చెందనిది ఏది?
(గమనిక: భిన్నమైనది హల్లులు/అచ్చుల సంఖ్య లేదా అక్షరాల సమూహంలో వారి స్థానం ఆధారంగా ఉండదు)

Ans
- ✗ A. GJE
- ✓ B. LMK
- ✗ C. RUP
- ✗ D. ORM

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

Q.61 $10\sin A + \cos A = \sqrt{6}\sin A$ అయితే, $\tan A$ విలువ కనుగొనండి.

Ans
A. $\frac{-11-\sqrt{6}}{96}$
B. $\frac{-10-\sqrt{6}}{99}$
C. $\frac{-10-\sqrt{6}}{94}$
D. $\frac{-10-\sqrt{6}}{96}$

Q.62 భౌగోళిక పరిభాషలో అక్షాంశాలు మరియు రేఖాంశాలను సాధారణంగా ఏమని పిలుస్తారు?

Ans
A. ప్లానేటరీ మార్కర్లు
B. భౌగోళిక నిర్దేశాంకాలు(Geographical coordinates)
C. ప్రపంచ విభజనలు(Global divisions)
D. భౌగోళిక సరిహద్దులు

Q.63 'అతివాద విధానం' అనేది 'మితవాద విధానం' నుండి ప్రధానంగా భిన్నంగా ఉండటానికి కారణం అతివాదులు ___________.

Ans
A. ప్రభుత్వంతో ప్రత్యేక రాజ్యాంగ చర్చలు జరపాలని వాదించడం
B. ప్రజా సంక్షేమం కోసం జాతీయ ఆర్థిక విధానాల వినియోగాన్ని వ్యతిరేకించడం
C. స్వరాజ్యానికి పరిపాలనా సంస్కరణలే ఏకైక మార్గమని ప్రచారం చేయడం
D. సామూహిక భాగస్వామ్యం మరియు ప్రత్యక్ష రాజకీయ ఆందోళనలకు ప్రాధాన్యతనివ్వడం

Q.64 సారవంతమైన మైదానాలు, పారిశ్రామికీకరణ మరియు పట్టణాభివృద్ధి కారణంగా ప్రపంచంలోని ఏ ప్రాంతం అత్యధిక జనాభా సాంద్రతను కలిగి ఉంది?

Ans
A. దక్షిణ మరియు తూర్పు ఆసియా
B. సహారా ఎడారి
C. అమెజాన్ బేసిన్
D. గ్రీన్లాండ్

Q.65 ఒక యూజర్, కొలీగ్‌కు ఇంటర్నెట్‌లో ఒక లార్జ్ ఫైల్‌ను ట్రాన్స్‌ఫర్ చేయాలనుకుంటున్నాడు. అయితే, ఈ టాస్క్‌కు అత్యంత అనుకూలమైన 'ఇంటర్నెట్ సర్వీస్' ఏది?

Ans
A. ఇన్‌స్టంట్ మెసేజింగ్
B. ఫైల్ ట్రాన్స్‌ఫర్ ప్రోటోకాల్ (FTP)
C. ఇ-మెయిల్
D. వరల్డ్ వైడ్ వెబ్

Q.66 ఒక విద్యార్థి, ఒక 'సమ్మేళనం'ను వేడి చేసినప్పుడు, గోధుమ రంగు వాయువు (పొగలు) వెలువడటాన్ని గమనించాడు. అయితే, ఆ సమ్మేళనం బహుశా ఏది అయి ఉంటుంది?

Ans
A. AgCl
B. NaCl
C. $Pb(NO_3)_2$
D. $CaCO_3$

Q.67 గతంలో 'యక్షగానం' అనే సాధారణ పేరుతో పిలువబడిన 'నృత్య రూపకం' ఏది?

Ans
A. కూచిపూడి
B. కథక్
C. మోహినియాట్టం
D. భరతనాట్యం

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now

**Q.68** ఈ ప్రశ్నలో, ఒక ప్రశ్నను అనుసరిస్తూ (I) మరియు (II) అని సంఖ్యలు ఇవ్వబడిన రెండు ప్రకటనలు ఉన్నాయి. ప్రకటనలలో అందించిన డేటా ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి సరిపోతుందో లేదో మీరు నిర్ణయించి, రెండు ప్రకటనలను చదివి, సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

గౌరి, రాగిణి, నవ్య, కాజల్ మరియు లల్లీ అనే ఐదుగురు అమ్మాయిలు కేంద్రాభిముఖంగా ఒక వృత్తాకార బల్ల చుట్టూ కూర్చున్నారు. 'లల్లీ'కి తక్షణమే ఎడమవైపు ఎవరు కూర్చున్నారు?
(I) 'లల్లీ'కి తక్షణమే కుడివైపు 'గౌరి' కూర్చుంది. 'కాజల్'కు తక్షణమే ఎడమవైపు 'రాగిణి' కూర్చుంది.
(II) 'కాజల్'కు ఎడమవైపు రెండవ స్థానంలో 'నవ్య' కూర్చుంది. 'నవ్య' మరియు 'లల్లీ' ఇద్దరికీ 'గౌరి' తక్షణ పొరుగువ్యక్తి (పక్కనే కూర్చుంది).

**Ans**
- ✗ A. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటన I మరియు II రెండూ కలిపి కూడా సరిపోవు
- ✗ B. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటన I మరియు II రెండూ కలిపి సరిపోతాయి (ప్రకటన I లేదా ప్రకటన II మాత్రమే సరిపోవు)
- ✗ C. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటన Iలోని డేటా మాత్రమే సరిపోతుంది, కానీ ప్రకటన IIలోని డేటా సరిపోదు
- ✓ D. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటన IIలోని డేటా మాత్రమే సరిపోతుంది, కానీ ప్రకటన Iలోని డేటా సరిపోదు

**Q.69** ఒక వ్యక్తి P కంటే Q వద్ద 15% తక్కువ ధర గల వస్తువును కొనడానికి P ప్రదేశం నుండి Q ప్రదేశానికి ప్రయాణిస్తాడు. అతను ప్రయాణానికి ₹150 ఖర్చు చేస్తాడు మరియు అయినా కూడా P వద్ద వస్తువును కొనడంతో పోలిస్తే ₹150 ఆదా చేస్తాడు. P వద్ద ధరకు సంబంధించి అతని పొదుపు శాతం ఎంత?

**Ans**
- ✗ A. 9 %
- ✓ B. 7.5 %
- ✗ C. 4.5 %
- ✗ D. 3.5 %

**Q.70** క్రింద ఇవ్వబడిన రెండు త్రయాలు అనుసరించే అదే నమూనాను అనుసరించే త్రయాన్ని ఎంచుకోండి. రెండు త్రయాలు ఒకే నమూనాను అనుసరిస్తాయి.

CF – GI – KL
MP - QS – UV

**Ans**
- ✗ A. BF – EI – HL
- ✓ B. OR – SU – WX
- ✗ C. PL – RN – TP
- ✗ D. RM – QT – PR

**Q.71** అక్టోబర్ 2025లో నాగ్‌పూర్‌లో జరిగిన "కోల్ ఇండియా ఇంటర్-కంపెనీ పవర్‌లిఫ్టింగ్, వెయిట్‌లిఫ్టింగ్ మరియు బాడీబిల్డింగ్ ఛాంపియన్‌షిప్ 2025-26"లో 'ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్'ను కైవసం చేసుకున్న 'జట్టు' ఏది?

**Ans**
- ✗ A. SCCL
- ✗ B. MCL
- ✗ C. SECL
- ✓ D. WCL

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

Q.72 క్రింద రెండు సంఖ్యా సమితులు ఇవ్వబడ్డాయి. ప్రతి సంఖ్యా సమితిలో, మొదటి సంఖ్యపై నిర్దిష్ట గణిత పరిక్రియ (లు) చేయడం ద్వారా రెండవ సంఖ్యను పొందుతాము. అదేవిధంగా, రెండవ సంఖ్యపై కొన్ని గణిత పరిక్రియ (లు) చేయడం ద్వారా మూడవ సంఖ్యను పొందుతాము మరియు ఈ ప్రక్రియ ఇలాగే కొనసాగుతుంది. ఇవ్వబడిన ఐచ్ఛికాలలో ఏది ప్రశ్నలో అనుసరించిన అదే పరిక్రియల సమితిని అనుసరిస్తుంది?
(గమనిక: సంఖ్యలను విడి అంకెలుగా విడగొట్టకుండా, మొత్తం సంఖ్యలపై మాత్రమే పరిక్రియలను నిర్వహించాలి. ఉదా: 13కి కలపడం/13 నుంచి తీసివేయడం/13తో గుణించడం వంటి పరిక్రియలను 13పై చేయవచ్చు, కానీ 13 ని 1 మరియు 3 గా విడగొట్టి ఆపై 1 మరియు 3 లపై ప్రక్రియలను నిర్వహించడం అనుమతించబడదు.)

5 – 5 – 25 - 125;
4 – 4 – 16 – 64

Ans
- ✗ A. 3 – 3 – 9 – 36
- ✗ B. 8 – 8 – 64 – 520
- ✗ C. 7 – 7 – 49 – 94
- ✓ D. 6 – 6 – 36 – 216

Q.73 శివమ్ 3 సంవత్సరాల కాలానికి ఒక నిర్దిష్ట బారు వడ్డీ రేటుతో ₹30,000 మొత్తాన్ని అప్పుగా తీసుకున్నాడు. అతను కాలవ్యవధి చివరిలో x% వార్షిక వడ్డీ రేటుతో ₹4,500 వడ్డీని చెల్లించినట్లయితే, x విలువ ఎంత?

Ans
- ✗ A. 6
- ✗ B. 4
- ✓ C. 5
- ✗ D. 7

Q.74 'అంతర్జాతీయ విపత్తు ప్రమాద తగ్గింపు దినోత్సవం (IDDRR) 2025' అనేది ఏ ఇతివృత్తం (థీమ్)తో జరుపబడింది?

Ans
- ✗ A. ఇన్వెస్టింగ్ ఇన్ సస్టైనబుల్ ఫ్యూచర్ (Investing in Sustainable Futures)
- ✗ B. రీబిల్డింగ్ కమ్యూనిటీస్ టుగెదర్ (Rebuilding Communities Together)
- ✗ C. స్ట్రెంతెనింగ్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్స్ (Strengthening Early Warning Systems)
- ✓ D. ఫండ్ రెసిలెన్స్, నాట్ డిజాస్టర్స్ (Fund Resilience, Not Disasters)

Q.75 H, I, J, K, U, V, W మరియు X అనే వ్యక్తులు కేంద్రాభిముఖంగా ఒక చతురస్రాకార బల్ల చుట్టూ కూర్చున్నారు. వారిలో నలుగురు మూలల వద్ద, మిగిలిన నలుగురు భుజాల మధ్య భాగంలో కూర్చున్నారు. J మరియు Wల మధ్య ముగ్గురు వ్యక్తులు మాత్రమే కూర్చున్నారు. J ఏ మూల వద్ద కూర్చోరు. Wకి ఎడమవైపు మూడవ స్థానంలో I కూర్చున్నాడు. Jకి ఎడమవైపు రెండవ స్థానంలో H కూర్చున్నాడు. W మరియు H ఇద్దరికీ V తక్షణ పొరుగువాడు. Jకి U తక్షణ పొరుగువాడు. Wకి ఎడమవైపు రెండవ స్థానంలో X కూర్చున్నాడు.
Kకి ఎడమవైపు నుండి లెక్కించినప్పుడు, K మరియు Hల మధ్య ఎంతమంది వ్యక్తులు కూర్చున్నారు?

Ans
- ✗ A. ఒకరు
- ✗ B. ముగ్గురు
- ✗ C. ఇద్దరు
- ✓ D. నలుగురు

Q.76 12 మంది కార్మికులు ఒక గోడను 18 రోజులలో పూర్తి చేయగలిగితే, 8 మంది కార్మికులు దానిని ఎన్ని రోజులలో పూర్తి చేస్తారు?

Ans
- ✗ A. 32 రోజులు
- ✗ B. 30 రోజులు
- ✓ C. 27 రోజులు
- ✗ D. 36 రోజులు

Generated by rank.qmaths.in

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

**Q.77** ఇచ్చిన శ్రేణిలో '?' స్థానంలో ఏమి రావాలి?

39 52 65 78 91 ?

**Ans**
- ✗ A. 117
- ✗ B. 99
- ✓ C. 104
- ✗ D. 110

**Q.78** 'ప్రాథమిక లోటు' అంటే 'ద్రవ్య లోటు' నుండి దేనిని తీసివేయగా వచ్చేది?

**Ans**
- ✗ A. రెవెన్యూ లోటు
- ✗ B. మూలధన వ్యయం
- ✗ C. రుణాలు
- ✓ D. వడ్డీ చెల్లింపులు

**Q.79** ఈ దత్తాంశం యొక్క మధ్యగతాన్ని కనుగొనండి:

4, 6, 8, 10, 12, 14.

**Ans**
- ✗ A. 11
- ✓ B. 9
- ✗ C. 10
- ✗ D. 8

**Q.80** ఈ క్రింది వాటిలో చతుర్భుజములకు సంబంధించిన సరైన ప్రకటనను ఎన్నుకోండి.

A. ఒక సమద్విబాహు సమలంబ చతుర్భుజము (ట్రేపీజియం)లో, సమాంతర భుజాలు సమానంగా ఉంటాయి.
B. గాలిపటం అనేది ఒక రకమైన సమాంతర చతుర్భుజము.
C. అన్ని చతురస్రములు, సమచతుర్భుజములు (రాంబస్).
D. ఏదైనా ఒక చతుర్భుజము యొక్క భుజాల మధ్యబిందువులను కలపడం ద్వారా ఏర్పడే చతుర్భుజము ఒక సమలంబ చతుర్భుజము (ట్రేపీజియం) అవుతుంది.

**Ans**
- ✗ A. A, B, D
- ✗ B. A, D
- ✓ C. C మాత్రమే
- ✗ D. B, C

**Q.81** ఒక కొత్త పురుగుమందు వ్యవసాయ క్షేత్రంలో పురుగుల జనాభాను తగ్గిస్తుంది. పక్షులు, మొక్కలు మరియు డీకంపోజర్ల(విచ్ఛిన్నకారులు) పాత్రలను పరిగణనలోకి తీసుకుని, క్షేత్రంలోని ఆహార జాలకం(ఫుడ్ వెబ్) మీద ఎక్కువగా పడే ప్రభావాన్ని ఊహించండి.

**Ans**
- ✗ A. పర్యావరణ వ్యవస్థలోని అన్ని పోషక స్థాయిలలో శక్తి ప్రవాహం ఆగిపోతుంది
- ✗ B. ఎక్కువ నిర్జీవ సేంద్రియ పదార్థాల కారణంగా డీకంపోజర్లు(విచ్ఛిన్నకారులు) గణనీయంగా పెరుగుతాయి
- ✓ C. కీటకాల ఆహారం తగ్గడం వల్ల పక్షుల సంఖ్య తగ్గవచ్చు, దీని వలన శక్తి ప్రవాహంలో మార్పు వస్తుంది
- ✗ D. పరాగసంపర్కకారులు లేకపోవడం వల్ల మొక్కల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది

**Q.82** మీ వద్ద ఒక పెద్ద డేటాసెట్ ఉంది మరియు మీరు దానిని వివిధ కాలమ్‌ల ఆధారంగా తరచుగా సార్ట్ (Sort) చేయాలి. 'Sort' డైలాగ్ బాక్స్‌ను పదేపదే తెరవకుండా, వివిధ 'సార్టింగ్ క్రైటీరియా'ను త్వరగా యాక్సెస్ చేసి, అప్లై చేయడానికి సమర్థవంతమైన మార్గం ఏమిటి?

**Ans**
- ✓ A. సాధారణంగా ఉపయోగించే ప్రతి సార్ట్ ఆర్డర్ కోసం ఒక మాక్రోను రికార్డ్ చేయడం
- ✗ B. మీరు సార్ట్ చేయాలనుకుంటున్న ప్రతి కాలమ్ కోసం స్లైసర్‌లను క్రియేట్ చేయడం
- ✗ C. ప్రతిసారీ కావలసిన కాలమ్‌ను మాన్యువల్‌గా సెలెక్ట్ చేసుకొని, క్విక్ సార్ట్ బటన్‌లను ఉపయోగించడం
- ✗ D. క్విక్ యాక్సెస్ టూల్‌బార్‌కు “సార్ట్” కమాండ్‌ను యాడ్ చేసి, ప్రతిసారీ సార్ట్ సెట్టింగ్‌లను కాన్ఫిగర్ చేయడం

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

**Q.83** ఒకవేళ 'P' అంటే '×', 'Q' అంటే '÷, 'R' అంటే '−' , 'S' అంటే '+'అయితే, క్రింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?

(42 Q 6) P 5 S 7 P 11 R (64 Q 8) P 2 R 5 P 6 = ?

**Ans**
- ✗ A. 54
- ✗ B. 42
- ✓ C. 66
- ✗ D. 62

**Q.84** ఒక నిర్దిష్ట కోడ్ భాషలో,
'wishing everyone well' అనేది 'lh cv vd'గా,
'wishing happy days' అనేది 'fv fz lh'గా,
'days everyone enjoy' అనేది 'cv vm fz'గా కోడ్ చేయబడతాయి.
(అన్ని కోడ్‌లు కేవలం రెండు అక్షరాల కోడ్‌లే.)

'happy everyone' కి సాధ్యమైన కోడ్ ఏమిటి?

**Ans**
- ✗ A. fv lh
- ✓ B. fv cv
- ✗ C. vd fz
- ✗ D. cv fz

**Q.85** ప్రతిదీ 216 $cm^3$ ఘనపరిమాణం గల రెండు 'సమఘనము'లను చివరల వద్ద ఒకదానితో ఒకటి కలిపినప్పుడు, ఫలితంగా ఏర్పడే దీర్ఘఘనం(క్యూబాయిడ్) యొక్క కర్ణం పొడవును కనుగొనండి.

**Ans**
- ✗ A. $7\sqrt{3}$ cm
- ✗ B. $8\sqrt{7}$ cm
- ✗ C. $5\sqrt{2}$ cm
- ✓ D. $6\sqrt{6}$ cm

**Q.86** 56 cm పొడవు మరియు 40 cm వెడల్పు కలిగిన ఒక దీర్ఘచతురస్రాకార లోహపు రేకు యొక్క ప్రతి మూల నుండి, 10 cm కొలత గల ఒక చతురస్రాన్ని కత్తిరించి, మిగిలిన రేకుతో ఒక మూత కలిగిన పెట్టెను తయారు చేసినట్లయితే, ఆ పెట్టెలో పొడవు 4.0 cm వెడల్పు 2.0 cm మరియు ఎత్తు 1.5 cm ఉన్న అగ్గిపెట్టెలు ఎన్ని పడతాయి?

**Ans**
- ✗ A. 550 పెట్టెలు
- ✗ B. 620 పెట్టెలు
- ✓ C. 600 పెట్టెలు
- ✗ D. 610 పెట్టెలు

**Q.87** ఈ క్రింది వారిలో, మరో 2 మంది ఆర్థికవేత్తలతో కలిసి ఆర్థిక, శాస్త్రాలలో సంయుక్తంగా "నోబెల్ బహుమతి, 2025"ని అందుకున్నది ఎవరు?

**Ans**
- ✗ A. థామస్ పికెట్టి (Thomas Piketty)
- ✓ B. జోయెల్ మోకిర్ (Joel Mokyr)
- ✗ C. పాల్ క్రుగ్‌మన్ (Paul Krugman)
- ✗ D. డారోన్ అసిమోగ్లు (Daron Acemoglu)

**Q.88** ఒక శాస్త్రవేత్త, 'ఒక బంగాళాదుంపలోని నిల్వ కణజాలంలో, అనేక రంగులేని ప్లాస్టిడ్‌లను కలిగి ఉన్న ఒక వృక్ష కణము'ను పరిశీలించాడు. అయితే, ఈ ప్లాస్టిడ్‌లతో అత్యంత ఎక్కువగా సంబంధం కలిగి ఉండే 'విధి' ఏది?

**Ans**
- ✗ A. ప్రోటీన్ సంశ్లేషణ కోసం అమైనో ఆమ్లాలను ఉత్పత్తి చేయడం
- ✗ B. ఎరుపు మరియు పసుపు వర్ణద్రవ్యాలను సంశ్లేషణ చేయడం
- ✗ C. శక్తిని ఉత్పత్తి చేయడానికి సూర్యరశ్మిని గ్రహించడం
- ✓ D. కిరణజన్య సంయోగక్రియ ద్వారా ఉత్పత్తి అయిన పిండి పదార్థమును నిల్వ చేయడం

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

Q.89 'నిశ్చిత వాక్యం (A)' మరియు 'కారణం (R)' అని లేబుల్ చేయబడిన, ఈ క్రింది రెండు ప్రకటనలకు సంబంధించి, సరైన ఎంపికను ఎంచుకోండి.

నిశ్చిత వాక్యం (A): భారత ఎన్నికల సంఘం, నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా రాజకీయ పార్టీలను జాతీయ లేదా రాష్ట్ర పార్టీలుగా గుర్తిస్తుంది.
కారణం (R): రాజకీయ పార్టీల గుర్తింపు అనేది ఎన్నికల పనితీరు మరియు భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు లోబడి ఉండటంపై ఆధారపడి ఉంటుంది.

Ans
- ✔ A. A మరియు R రెండూ సత్యం, మరియు R అనేది A కి సరైన వివరణ
- ✘ B. A అనేది సత్యం, R అనేది అసత్యం
- ✘ C. A అనేది అసత్యం, R అనేది సత్యం
- ✘ D. A మరియు R రెండూ సత్యం, కానీ R అనేది A కి సరైన వివరణ కాదు

Q.90 MS పవర్పాయింట్ ప్రెజెంటేషన్‌ని PDF ఫార్మాట్‌గా మార్చడం వల్ల కలిగే ప్రాథమిక ప్రయోజనం ఏమిటి?

Ans
- ✘ A. బహుళ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లతో క్రాస్-ప్లాట్‌ఫార్మ్ ఎడిటింగ్ ఎనేబుల్ చేయడం
- ✔ B. పవర్పాయింట్ సాఫ్ట్‌వేర్ అవసరం లేకుండా యూనివర్సల్ వ్యూని నిర్ధారించడం
- ✘ C. డాక్యుమెంట్ ఎన్క్రిప్షన్ మరియు పాస్‌వర్డ్ రక్షణను స్వయంచాలకంగా వర్తింపజేస్తుంది
- ✘ D. విజువల్ క్వాలిటీని నిర్వహిస్తూ ఫైల్ పరిమాణాన్ని గణనీయంగా తగ్గించడం

Q.91 ఇతర శీర్షాలు A(1, 5), B(4, 7) మరియు గురుత్వకేంద్రం D(4, 5) గల ΔABC యొక్క శీర్షం C (x, y) ని కనుగొనండి.

Ans
- ✔ A. C (7, 3)
- ✘ B. C (6, 3)
- ✘ C. C (7, 4)
- ✘ D. C (3, 6)

Q.92 ఈ ప్రశ్న ఇవ్వబడిన పదాలపై ఆధారపడి ఉంటుంది.

(ఎడమ) TON TAR DEV TAB (కుడి)

కుడివైపు నుండి రెండవ పదంలోని రెండవ అక్షరం మరియు ఎడమవైపు నుండి మొదటి పదంలోని రెండవ అక్షరం మధ్య ఆంగ్ల అక్షర క్రమం ప్రకారం ఎన్ని అక్షరాలు ఉన్నాయి?

Ans
- ✘ A. 7
- ✘ B. 8
- ✔ C. 9
- ✘ D. 6

Q.93 పరమాణు సంజ్ఞామానంలో 'Z' అనే సంకేతం దేనిని సూచిస్తుంది?

Ans
- ✔ A. పరమాణు సంఖ్య
- ✘ B. న్యూట్రాన్ సంఖ్య
- ✘ C. ఆవేశం
- ✘ D. ద్రవ్యరాశి సంఖ్య

Q.94 ఒక పనిని A మరియు B లు 35 రోజుల్లో పూర్తి చేస్తారు. A ఒక్కడే దాన్ని 60 రోజుల్లో పూర్తి చేయగలిగితే, B ఒక్కడే అదే పనిలో మూడింట ఒక వంతు పనిని __________ రోజుల్లో పూర్తి చేయగలడు.

Ans
- ✔ A. 28
- ✘ B. 36
- ✘ C. 42
- ✘ D. 84

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

Q.95 ఇవ్వబడిన రేఖీయ సమీకరణాల వ్యవస్థకు అనంతమైన సాధనలు ఉన్నాయి.

$3x + 7y = 15$
$ax + by = 30$

a మరియు bల విలువలు ఏమిటి?

Ans
- ✗ A. a = 7; b = 3
- ✗ B. a = 3; b = 7
- ✓ C. a = 6; b = 14
- ✗ D. a = 14; b = 6

Q.96 19వ శతాబ్దం ప్రారంభంలో, బ్రిటిష్ వారి వ్యవసాయ దోపిడీని ప్రతిఘటిస్తూ, వయనాడ్ ప్రాంతానికి చెందిన కేరళ తొలి వ్యవసాయ తెగ 1812లో ఒక గిరిజన తిరుగుబాటును నిర్వహించింది. ఈ తిరుగుబాటును ఏమని అంటారు?

Ans
- ✗ A. కోయ విప్లవం
- ✓ B. కురిచియా తిరుగుబాటు
- ✗ C. కురుంబా తిరుగుబాటు
- ✗ D. కదర్ గిరిజన తిరుగుబాటు

Q.97 68.5 m మరియు 45.6 m కొలతలు ఉన్న ఒక దీర్ఘచతురస్రాకార పొలం వెలుపల ఏకరీతి వెడల్పు 2.4 mతో నిర్మించిన ఒక ఒక మార్గం వెలుపలి చుట్టుకొలతకు మరియు అసలు పొలం చుట్టుకొలతకు మధ్య గల భేదాన్ని కనుగొనండి?

Ans
- ✓ A. 19.2 m
- ✗ B. 18.5 m
- ✗ C. 17 m
- ✗ D. 20 m

Q.98 ఈ క్రింది వాటిలో 'అశోక చక్రవర్తి శాసనాలు' ప్రధానంగా కూర్చబడిన 'లిపి' ఏది?

Ans
- ✗ A. గుప్త లిపి
- ✗ B. ఖరోష్ఠి
- ✗ C. దేవనాగరి
- ✓ D. బ్రహ్మి

Q.99 ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా, ఒక నిర్దిష్ట మార్గంలో CM24 అనేది HR26 కి, అదే విధంగా, AT15 అనేది FY17 కి సంబంధించినది. అదే తర్కాన్ని అనుసరించి, క్రింది వాటిలో CR12 అనేది దేనికి సంబంధించినది?

Ans
- ✗ A. HV14
- ✗ B. IW14
- ✗ C. IV14
- ✓ D. HW14

Q.100 ఒక 750 మీటర్ల సరళ రేఖీయ పరుగు పందెంలో, 'X' అనే వ్యక్తి 'Y' అనే వ్యక్తిని 10 మీటర్ల తేడాతో ఓడించగలరు. 444 మీటర్ల పందెంలో, 'Y' అనే వ్యక్తి 'Z' అనే వ్యక్తిని 6 మీటర్ల తేడాతో ఓడించగలరు. అయితే, 150 మీటర్ల పందెంలో, 'X' అనే వ్యక్తి 'Z' అనే వ్యక్తిని ఎన్ని మీటర్ల తేడాతో ఓడించగలరు?

Ans
- ✗ A. 6
- ✗ B. 2
- ✓ C. 4
- ✗ D. 3

Q.101 ఆమ్ల ద్రావణాలలో 'విద్యుత్ ప్రవాహం(ఎలక్ట్రిక్ కరెంట్)' వేటి కారణంగా జరుగుతుంది?

Ans
- ✗ A. ద్రావణంలోని లోహాలు
- ✗ B. తటస్థ అణువులు మాత్రమే
- ✓ C. ద్రావణంలో ఉండే అయాన్‌లు
- ✗ D. ఏర్పడిన వాయు బుడగలు

Blackbook

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

**Q.102** P, Q, S, T, Y మరియు Zలలో ప్రతి ఒక్కరూ వేర్వేరు మార్కులు సాధించారు.
Y కంటే ఇద్దరు వ్యక్తులు మాత్రమే ఎక్కువ మార్కులు సాధించారు. P కంటే తక్కువ మార్కులు S మాత్రమే సాధించాడు. Q కంటే ఎక్కువ మార్కులు, కానీ Z కంటే తక్కువ మార్కులు T సాధించాడు.
T కంటే ఎక్కువ మార్కులు ఎంతమంది వ్యక్తులు సాధించారు?

Ans
- ✗ A. నలుగురు
- ✗ B. ఇద్దరు
- ✗ C. ముగ్గురు
- ✓ D. ఒకరు

**Q.103** ఒక టోకు వ్యాపారి, ఒక వినియోగదారుడు ఏదైనా ఒక వస్తువును 100 యూనిట్ల కంటే ఎక్కువ కొనుగోలు చేస్తే మొత్తం కొనుగోలుపై 2% డిస్కౌంట్ పథకం ఇచ్చినప్పుడు, ఒక యూనిట్ ధర ₹20 అయితే, ఆ వినియోగదారుడు 150 యూనిట్లను కొనుగోలు చేసినప్పుడు, చెల్లించాల్సిన మొత్తం ఎంత?

Ans
- ✗ A. ₹2,980
- ✓ B. ₹2,940
- ✗ C. ₹3,020
- ✗ D. ₹3,000

**Q.104** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 75 (3) ప్రకారం, హౌస్ ఆఫ్ పీపుల్ (లోక్‌సభ)కు సమిష్టిగా బాధ్యత వహించే సంస్థ ఏది?

Ans
- ✗ A. భారత ఆర్థిక సంఘం
- ✓ B. మంత్రుల మండలి
- ✗ C. రాజ్యసభ
- ✗ D. భారత సర్వోన్నత న్యాయస్థానం

**Q.105** ఈ క్రింది వాటిలో 'చోళుల హయాం'లోని 'స్థానిక స్వపరిపాలన వ్యవస్థ'ను ఉత్తమంగా ప్రతిబింబించునది ఏది?

Ans
- ✗ A. ఐహోల్ శాసనం
- ✓ B. ఉత్తరమేరూరు శాసనం
- ✗ C. హాథీగుంఫా శాసనం
- ✗ D. అలహాబాద్ స్తంభ శాసనం

**Q.106** A, B, C, D, S, T మరియు U లలో ప్రతి ఒక్కరూ, జనవరి నుండి మొదలై డిసెంబర్ తో ముగిసేలా, ఒకే సంవత్సరంలోని వేర్వేరు నెలలో అంటే జనవరి, ఫెబ్రవరి, ఏప్రిల్, మే, జూన్, సెప్టెంబర్ మరియు డిసెంబర్ లలో జన్మించారు.
D జూన్ లో జన్మించారు. S మాత్రమే B కంటే చిన్న. C, T కంటే పెద్ద కానీ A కంటే చిన్న. U ఫెబ్రవరిలో జన్మించాడు. B మరియు A మధ్య ఎంత మంది జన్మించారు?

Ans
- ✗ A. ఒకరు
- ✗ B. ముగ్గురు
- ✓ C. నలుగురు
- ✗ D. ఇద్దరు

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

Q.107 ఒక నిర్దిష్ట కోడ్ భాషలో,

A + B అంటే 'Bకి తల్లి A',
A – B అంటే 'Bకి సోదరుడు A',
A x B అంటే 'Bకి భార్య A',
A % B అంటే 'Bకి తండ్రి A', మరియు
A # B అంటే 'Bకి కుమార్తె A'.

ఈ క్రింది వాటిలో 'L భార్యకి సోదరి Q' అని అర్థం వచ్చేది ఏది?

I. V % Q # K + Z – T x L
II. V + Q # K % Z – T + L
III. V # K x Q % L + T # Z
IV. V + Q # G – Z % T + L

Ans
✔ A. I మాత్రమే
✘ B. IV మాత్రమే
✘ C. I మరియు III రెండూ
✘ D. II మరియు IV రెండూ

Q.108 భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రజలకు రక్షణ కల్పించడం మరియు వారిని భద్రపరచడం ద్వారా వారి సంక్షేమాన్ని పెంపొందించడానికి కృషి చేస్తుంది?

Ans
✔ A. ఆర్టికల్ 38
✘ B. ఆర్టికల్ 41
✘ C. ఆర్టికల్ 40
✘ D. ఆర్టికల్ 39

Q.109 క్రింది వాటిలో, ఇచ్చిన శ్రేణిని తార్కికంగా పూర్తిచేసే ప్రశ్నార్థకాన్ని (?) భర్తీ చేయు అక్షర-సంఖ్య సమూహం ఏది?

LTP25 MUQ36 NVR47 OWS58 ?

Ans
✘ A. PXU68
✘ B. PXT68
✔ C. PXT69
✘ D. PXU69

Q.110 భారతదేశంలోని ఏ జతల ఖనిజ వనరుల ప్రాజెక్టులు మరియు వాటి స్థానాలు సరిగ్గా జతపరచబడ్డాయి?

Ans
✘ A. రాణిగంజ్ కోల్‌ఫీల్డ్– గుజరాత్
✘ B. నేవేలి లిగ్నైట్ ప్రాజెక్ట్ – పంజాబ్
✔ C. కుద్రేముఖ్ ఐరన్ ఓర్ ప్రాజెక్ట్ – కర్ణాటక
✘ D. కోర్బా కోల్‌ఫీల్డ్ – రాజస్థాన్

Q.111 పునరుజ్జీవనోద్యమ కళా సేకరణ మరియు నియోక్లాసికల్ నిర్మాణానికి ప్రసిద్ధి చెందిన కోల్కతాలోని మార్బుల్ ప్యాలెస్ ను నిర్మించినవారు ఎవరు?

Ans
✔ A. రాజా రాజేంద్ర ముల్లిక్
✘ B. బంకిమ్ చంద్ర ఛటర్జీ
✘ C. దాదాభాయ్ నౌరోజీ
✘ D. కేశవ్ చంద్ర సేన్

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

Q.112 'A' అంటే '÷', 'B' అంటే '×', 'C' అంటే '+' మరియు 'D' అంటే '–' అయితే, క్రింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏమి వస్తుంది?

24 C 16 D 8 A 4 B 2 = ?

Ans
- ✗ A. 28
- ✓ B. 36
- ✗ C. 40
- ✗ D. 32

Q.113 V, U, T, O, N, M మరియు L లలో ప్రతి ఒక్కరూ , జనవరి నుండి మొదలై మరియు డిసెంబర్‌తో ముగిసే ఒకే సంవత్సరంలోని, వేర్వేరు నెలలల్లో అంటే జనవరి, మార్చి, మే, జూన్, జూలై, సెప్టెంబర్ మరియు డిసెంబర్లో జన్మించారు.
M కంటే ఇద్దరు వ్యక్తులు మాత్రమే పెద్ద. L మరియు M మధ్య ఇద్దరు వ్యక్తులు మాత్రమే జన్మించారు. U మాత్రమే O కంటే పెద్ద. T, N కంటే పెద్ద కానీ V కంటే చిన్న.
T మరియు U మధ్య ఎంత మంది జన్మించారు?

Ans
- ✗ A. నలుగురు
- ✗ B. ఒకరు
- ✓ C. ముగ్గురు
- ✗ D. ఇద్దరు

Q.114 సుశాంత్ మరియు వరుణ్ 400 మీటర్ల వృత్తాకార ట్రాక్పై పరుగెత్తుతున్నారు. సుశాంత్ ఒక రౌండ్ను 100 సెకన్లలో పూర్తి చేస్తాడు. వరుణ్ ఒక రౌండ్ను 80 సెకన్లలో పూర్తి చేస్తాడు. వారు ఒకే బిందువు నుండి ఏకకాలంలో ప్రారంభించి, వ్యతిరేక దిశల్లో పరుగెత్తుతారు. వారిద్దరూ తిరిగి ప్రారంభ బిందువుకు చేరుకోవడానికి ముందు వారు ఎన్నిసార్లు కలుస్తారు?

Ans
- ✓ A. 8
- ✗ B. 9
- ✗ C. 12
- ✗ D. 10

Q.115 ఈ క్రింది అక్షర, సంఖ్య, చిహ్న శ్రేణిని చూడండి మరియు ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. ఎడమ నుండి కుడికి మాత్రమే లెక్కించాలి. (అన్ని సంఖ్యలు ఒక అంకె గల సంఖ్యలు మాత్రమే.)

(ఎడమ) S R E S 2 U ^ $ + X B 7 N M 7 4 C Z 5 @ U 4 D / (కుడి)

ప్రతిదానికి తక్షణం ముందు ఒక అక్షరం మరియు తక్షణం తర్వాత ఒక చిహ్నం కలిగి ఉన్న సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?

Ans
- ✗ A. ఏదీ కాదు
- ✓ B. ఒకటి
- ✗ C. మూడు
- ✗ D. రెండు

Q.116 (I) మరియు (II) అని పేర్కొనబడిన రెండు ప్రకటనలతో ఒక ప్రశ్న ఇవ్వబడుతుంది. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ఏ ప్రకటన(లు) సరిపోతుందో/తాయో గుర్తించండి.

H, I, J, K మరియు L లలో పొడవైనవారు ఎవరు?

(I) J అనేవాడు H మరియు I ల కంటే పొడవుగా ఉండి, K కంటే పొట్టిగా ఉంటాడు.
(II) L అనేవాడు K కంటే పొట్టిగా ఉండి, J కంటే పొడవుగా ఉంటాడు.

Ans
- ✗ A. ప్రకటన II లోని డేటా ఒక్కటే ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి సరిపోతుంది, అయితే ప్రకటన I లోని డేటా సరిపోదు
- ✗ B. I మరియు II అనే రెండు ప్రకటనలు కలిసి ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి సరిపోవు
- ✗ C. ప్రకటన I లోని డేటా మాత్రమే ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి సరిపోతుంది, అయితే ప్రకటన II లోని డేటా సరిపోదు
- ✓ D. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి I మరియు II అనే రెండు ప్రకటనలు (మరియు I అనే ప్రకటన మాత్రమే లేదా II అనే ప్రకటన మాత్రమే కాదు) సరిపోతాయి

Get the Toppers Choice
BLACKBOOK VOCAB APP - Download Now
GET IT ON Google Play

**Q.117** ఒక కటకం ముందు 10 cm దూరంలో ఒక వస్తువును ఉంచినప్పుడు, దాని ప్రతిబింబం వస్తువు ఉన్న అదే వైపు 30 cm దూరంలో ఏర్పడినట్లయితే, ఆ కటకంచే ఏర్పడు 'ఆవర్ధనం' ఎంత?

**Ans**
- ✗ A. -3
- ✗ B. -0.3
- ✗ C. +0.3
- ✓ D. +3

**Q.118** మహారాష్ట్రలోని ఈ క్రింది ద్వీపాలలో ఏది, తన పురాతన గుహలు మరియు 5వ శతాబ్దపు శిల్పాలకు ప్రసిద్ధి చెందిన యునెస్కో (UNESCO) ప్రపంచ వారసత్వ ప్రదేశం?

**Ans**
- ✗ A. బుచర్ ద్వీపం(Butcher Island)
- ✗ B. ఖండేరి ద్వీపం(Khanderi Island)
- ✓ C. ఎలిఫెంటా ద్వీపం(Elephanta Island)
- ✗ D. సాల్సెట్ ద్వీపం(Salsette Island)

**Q.119** ఒక సంఖ్యలోని 40%ని 240కి కలిపితే, ఫలితం అదే సంఖ్య అవుతుంది. అదే సంఖ్య యొక్క 50% ఎంత?

**Ans**
- ✗ A. 220
- ✗ B. 300
- ✗ C. 440
- ✓ D. 200

**Q.120** ఈ ప్రశ్న క్రింద ఇవ్వబడిన ఐదు, మూడు అంకెల సంఖ్యలపై ఆధారపడి ఉంటుంది.
(ఎడమ) 715 438 961 127 821 (కుడి)
(ఉదాహరణ-697 – మొదటి అంకె = 6, రెండవ అంకె = 9 మరియు మూడవ అంకె = 7)
గమనిక-అన్ని పరిక్రియలు ఎడమ నుండి కుడికి చేయాలి.

అత్యధిక సంఖ్యలో మూడవ అంకెను అతి తక్కువ సంఖ్యలోని రెండవ అంకెకు కలిపితే ఫలితం ఏమిటి?

**Ans**
- ✗ A. 6
- ✗ B. 9
- ✗ C. 10
- ✓ D. 3

"